


2

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 13 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

- తవిసిబోడులో అనధికార బందెల దొడ్డి
- ప్రయివేటు వ్యక్తులకు ఆదాయ వనరుగా బందెల దొడ్డి
- అధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు




# పశువుల అక్రమ దందా



**కారేపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని రేలకాయలపల్లి గ్రామపంచాయతీలో అనాధికార వ్యక్తులు బందెల దొడ్డి నడుపుతూ దోచుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి కనుసన్నలలోనే బందెలదొడ్డి నడుస్తుందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అనాధికార వ్యక్తుల ఆధీనంలోని బందెల దొడ్డిలో పశువులు బందిస్తే సంబంధిత రైతులు వచ్చి వాటిని విడిపించుకోవటానికి ఒకదానికి రూ.600 ఫీజు చెల్లించాలి. బాధిత రైతులు చెల్లించిన పైకంలో పశువులను తొలుకవచ్చి దొడ్డిలో వేసివారికి సగం, దొడ్డి అధీనంలో ఉన్నవారికి సగం పైకం తీసుకుంటూ దందాను సాగిస్తున్నారు. వేసవీ కాలం కావటంతో చాలా మంది తమ పశువులను మేత కోసం వదిలిపెడుతున్నారు. ఇదే అదునుగా మేతకు వస్తున్న పశువుల పక్కన వాటి యాజమాని లేకుంటే

మిగతా2లో



## మేధావుల సదస్సులో

# కేంద్రమంత్రి అర్జున్ రామ్ మెఘవాల్

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా కంది మండల సమీపంలో ఎల్ ఎన్ బ్యాంకెట్ హాల్ లో ఏర్పాటుచేసిన మేధావుల సదస్సు కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ, న్యాయశాఖ మంత్రివర్యులు  అర్జున్ రామ్ మెఘావాల్ హాజరయ్యారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ మోదీ అంటే శరీరం అని, మైండ్ అనేది రెండు రకాలుగా ఉంటుందని, మోదీ మనకోసం అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. మోదీ మన దేశాన్ని విశ్వగురు భారత్ గా  మార్చడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.  భారత్  ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉండేదని, మోడీ వచ్చాక ఐదో స్థానానికి తీసుకొచ్చారని తెలిపారు. మోదీ గ్యారంటీ అంటే గ్యారంటీనే. మోదీ చేసేదో చెప్తాడు చెప్పేదే చేస్తాడు. భారతదేశం అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని, నారీ శక్తి వందనం ద్వారా మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లును ఎన్నో సంవత్సరాల తర్వాత అమలు చేయించాడని, హిందువుల 500 సంవత్సరాల కళ ను సాహకారం చేశాడని, భవ్య మందిర రామ మందిర నిర్మాణాన్ని చేపట్టి రాంలాల విగ్రహ ప్రతిష్టాపన బ్రహ్మాండంగా నిర్వహించాడని గుర్తు చేశారు. నిరు పేదలందరికి కేవలం రూ. 1800 రూపాయలకే అయోధ్య టూర్ కు వెళ్లేలా  ట్రైన్లను ఏర్పాటు చేశాడ ని, వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో, ప్రాజెక్టుల నిర్మాణాల్లోను అభివృద్ధి చేశారన్నారు. మన దేశ కీర్తిని వివిధ దేశాలకు కీర్తింపజేశారు. కరోనాకాలంలో కూడా భారత దేశ ప్రజలందరికీ కూడా టీకాలను అందించి ప్రాణాలను కాపాడారు. కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్లు  న్యాయవాదులు, టీచర్ల నుండి సలహాలు సూచనలను స్వీకరించారు. మోదీ సంకల్ప పత్రం లో ఇంకా మనకు అవసరమైన విషయాలను పొందుపరిచేందుకుగాను వీరి నుండి సమాచారాన్ని

మిగతా2లో



## భారత రాజ్యాంగం జోలికొస్తే

# రాజకీయంగా సమాధి చేస్తాం

**భీమదేవరపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** రాజ్యాంగం ద్వారానే ఆరుసార్లు ఎంపీగా గెలిచి పది సంవత్సరాలుగా బిజెపి కేంద్రంలో అధికారాన్ని చలాయిస్తూ రాజ్యాంగం వల్ల మీకు ఏ నష్టం జరిగింది అని రాజ్యాంగాన్ని మారుస్తామని కుట్రలు చేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం .బిజెపి ఎంపీ అనంత కుమార్ హెగ్డే  పై దేశద్రోహం చట్టం కింద కేసు పెట్టి నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించి చట్టపరంగా శిక్షించాలిని భారత రాజ్యాంగం ప్రకారం పార్లమెంటరీ వ్యవస్థ ప్రజాస్వామ్యం లౌకికవాదం వర్ధిల్లుతూ ప్రపంచ ప్రజాస్వామ్య దేశాల్లో అగ్రస్థానంలో భారత్ వెలుగొందుచున్నది భారత ప్రజల అభివృద్ధికి అని పాలకుల పాలనకు రాజ్యాంగం ఏమి అడ్డు వచ్చిందని. మారుస్తామంటున్నారు ముందుగా దేశ ప్రజలకు బిజెపి సమాధానం చెప్పాలనీ డిమాండ్

మిగతా2లో







# ఘనంగా ఫేర్‌వెల్ డే

**కారేపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. త్వరలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం జోలికొస్తే రాజకీయంగా సమాధి చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

చేస్తున్నాం .రాజ్యాంగ పీఠికలోని లౌకికవాదం తొలగిస్తామన్న హెగ్డే భారత ప్రజల సంస్కృతి స్వేచ్ఛ సమానత్వం దెబ్బతీసే కుట్రలు బిజెపి మరియు ఆర్.ఎస్.ఎస్, బజరంగ్ దళ్ చాప కింద నీరు లాగా దొంగ కుట్రలు చేస్తున్న వైనాన్ని ప్రజాస్వామ్యవాదులు బుద్ధి చెప్పి రాబోయే ఎంపీ ఎన్నికలలో బిజెపిని గద్దెదింపడానికి కంకణ బద్ధులు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం .తెలంగాణ అంబేద్కర్ సంఘం భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అనంత కుమార్ హెగ్డే దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం భీమదేవరపల్లి మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు .ఎల్తూరి ప్రేమ్ రాజ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తూముల సదానందం రాష్ట్ర ఆధికార ప్రతినిధి. దళిత సంఘాల సీనియర్ నాయకులు దేగల సారయ్య తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి తాళ్లపెల్లి జగన్, అంబేద్కర్ మండల కో కన్వీనర్లు కొమ్ముల రవీందర్. దాట్ల రాజు జేరిపోతుల ఐలయ్య, దళిత నాయకులు తాడూరి చిరంజీవి , కండే సుధాకర్. గడిపే చంటి. సుతారి రాజమౌళి దాట్ల రాజు కుమార్ . రేణిగుంట్ల ప్రసాద్ . అంబాల తిరుపతి, చిట్కూరి అశోక్ వేముల జగదీష్. ఎదులాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతా...

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- వివిధ శాఖల అధికారుల సహకారంతో

మల్కాజిగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా



**మల్కాజిగిరి, మార్చి 12(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు నమ్మకాన్ని మమ్ము చేయకుండా, నిరంతరం నియోజకవర్గంలోని పోరాడుతూ, వారి నమ్మకాన్ని నిలబెడతానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నేరేడ్ మెట్ వాజ్ పాయి నగర్ లోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి నివాసం లో ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి నేటి వరకు సాధించిన పురోగతి, సోమవారం ఎమ్మెల్యే మర్రి బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే శాఖ లో పలుమార్లు రైల్వే ఉన్నత అధికారులను కలుస్తూ మల్కాజిగిరి సమస్యలను వివరిస్తూ తుర్కపల్లి ఎల్ సి 249 ఆర్ యు బి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి శంకుస్థాపన చేశామని, డ్రైనేజ్,నాలా సమస్యలు తొలగిస్తున్నామన్నారు. జిహెచ్ఎంసి కి సంబంధించి... జిహెచ్ఎంసి అల్వాల్ మార్కెట్ అధికారులతో అభివృద్ధి సమీక్షలు, జిహెచ్ఎంసి సర్వసభ్య సాధారణ సమావేశంలో పాల్గొని ప్రజల ద్వారా వచ్చిన ప్రజా సమస్యల వినతిపత్రాలను జత చేసి మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ను కోరామన్నారు. జలమండలి శాఖ... మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీ లలో పర్యటించి తన దృష్టికి వచ్చిన డ్రైనేజీ, త్రాగునీరు, డ్రైనేజీ అవుట్ లెట్లు సమస్యలు పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డిని, జలమండలి జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మేనేజర్ లను కలుస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు.

**ఇరిగేషన్ నీటి పారుదల శాఖ...**

మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ చెరువులు బండ చెరువు సభ్యులు కూడా ఆర్ కె పురం చిన్న రాయిని చెరువు కొత్తచెరువు మోతుగులకుంట చెరువులను అధికారులతో సందర్శించి పరిశీలించి చెరువులలో ఉన్న గుర్రపు డెక్క తొలగించాలని, దోమల బెడద నుండి ప్రజలను రక్షించాలని, చెరువులలోకి మురుగునీరు రాకుండా చూడాలని అధికారులను కోరారు

**రెవెన్యూ శాఖ...**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై కలెక్టర్, ఆర్డిఓ అధికారులు నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగిందన్నారు.

**స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు కొరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, కలెక్టర్ లకు ప్రతిపాదన, వినతిపత్రాలను అందజేశానన్నారు.

**విద్యుత్ శాఖ...**

విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యుత్తు త్రీఫేస్ కరెంటు, అవసరమైన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు, బంచ్ కేబుల్ ఏర్పాటు, ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు కొరకు అధికారులను కోరామని, రోడ్లు భవనాల శాఖ అధికారుల తో సమీక్ష నిర్వహించి జిల్లా కోర్టు భవనం పనులు త్వరలోనే పూర్తి చేయాలని

**విద్యాశాఖ...**

మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి, డిగ్రీ కళాశాలకు, గ్రంథాలయానికి, ప్రభుత్వ స్థలం కేటాయించాలని కలెక్టర్ కు లేఖ రాశానని, జూనియర్ కళాశాలలో తన సొంత నిధులతో మరుగుదొడ్ల ఏర్పాటు తరగతి గదులు ఏర్పాటుకు కృషి చేస్తున్నానన్నారు.

**ఆరోగ్యశాఖ...**

మల్కాజిగిరి లోని ఏరియా ఆసుపత్రి లో డాక్టర్లు, హాస్పిటల్ డెవలప్ మెంట్ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పాటు చేస్తామని ఆసుపత్రిలో గల లిఫ్టు సమస్యను పరిష్కరిస్తానని, ఆసుపత్రికి వచ్చే పేద రోగుల కు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నేరేడ్ మెట్, యాప్రాల్ లో స్ట్రీట్ వెండర్స్ కి సంబంధించిన తాత్కాలిక దుకాణాలను తొలగింపుకు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడనాని, జే ఎల్ ఎస్ ఎన్ నగర్ లో పేద ప్రజలకు దేవదాయ శాఖ వారు అందించిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని కోర్టు ద్వారా స్టే తెప్పించానని, నేరేడ్ మెట్ డివిజన్ దినకరన్ నగర్ తారకరామ నగర్ బస్తీ లలో నివసించే, పేద ప్రజలకు రైల్వే శాఖ నుండి నోటీసులు అందించగా వారి కొరకు అండగా నిలబడి రైల్వే అధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేశానని, అదేవిధంగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రితో సహా మా మల్కాజిగిరి అభివృద్ధి కొరకు పలువురు ఉన్నతాధికారులకు లేఖలు రాశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, మురుగేష్, రాము యాదవ్, జీకే హనుమంతరావు, ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, అనిల్ కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, మధుసుదన్ రెడ్డి, ఇబ్రహీం, ఉపేందర్, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, వివన్ రాజు, అరుణ్, మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ దందా

**(మొదటి పేజీ తరువాయి..)**

చాలు ఆ పశువులను కొందరు తోలుకవెళ్ళి బందెల దొడ్డిలో వేస్తున్నారు. వీధులలో ఉన్న పశువులను సైతం తొలుకెళ్ళి బందెల దొడ్డిలో వేస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బందెల దొడ్డిలో ఉన్న పశువులను విడిపించటానికి రోజుకు కొంత చొప్పున సొమ్ము ప్రయివేటు వ్యక్తులకు సమర్పించుకోవల్సి వస్తుంది. ప్రభుత్వ బందెల దొడ్డిలో బంది అయిన పశువును విడిపించటానికి వాటి యాజమాని కట్టిన పైకంకు రశీదు ఇవ్వాలి, కాని ఇక్కడ రశీదు ఇవ్వరు. రశీదు కావాలంటే అదనంగా పైకం ఇవ్వాలంటూ బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి బాజుమల్లాయిగూడెంకు చెందిన మద్దెల నాగయ్య కారేపల్లి ఎంపీడీవో జీ.సురేందర్‌కు వినతిపత్రం అంధజేశారు. అక్రమంగా బందెల దొడ్డిలో పెట్టటమే కాకుండా దానికి విడిపించటానికి చెల్లించే పైకంకు రశీదు ఇవ్వటం లేదని పిర్యాదులో పేర్కొన్నారు. బందెల దొడ్డి నిర్వాహణపై విచారణ చేసి చర్యలకు బాధ్యులైన కార్యదర్శి, ప్రయివేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.

# మేధావుల సదస్సులో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మెఘవాల్

**(మొదటి పేజీ తరువాయి..)**

తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులుగా బి బి పాటిల్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కోవూరి సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శులు ఓదెల మాణిక్ రావు, కొల్కూర్ రాజశేఖర్, పబీజేపీ రాష్ట్ర నాయకులు తోట చంద్ర శేఖర్, విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, వివిధ మండలాల అధ్యక్షులు, పిట్టల రమేష్, నక్కల శ్రీనివాస్, బొట్టు వెంకన్న, సురేందర్, బీజేపీ మహిళా నాయకులు మీనా గౌడ్, ఈశ్వరి రెడ్డి, డా. అరుణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వధువుకు పుస్తెమెట్టెలు అందజేత

**సదాశివపేట మార్చ్ 12 (నినాదం న్యూస్):** సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలో ని ఆడపడుచు వివాహానికి పుస్తే మెట్టలు చీర మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ స్వామి, ఉపాధ్యక్షులు మఠం రాచన్న స్వామి అందజేశారు. సమాజానికి సేవ చేయాలి అని సంకల్పంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి వివిధ రకాల సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్వామి అన్నారు. గతంలో విద్యార్థులకు వ్రాత పుస్తకాలు పరీక్ష ప్యాడ్లు వృద్ధులకు దుప్పట్లు అత్యవసర సమయంలో రక్తదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు రాచన్న స్వామి అన్నారు. అమ్మాయి వివాహానికి పుస్తెమెట్టలు అడగగానే అందజేసినందుకు



కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తపరిచారు ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన సమాజం ఫౌండేషన్ సహ కార్యదర్శి రవికుమార్ గౌడ్, నిర్వాహకులు చరణ్ కుమార్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అంగన్‌వాడీ అయాకు సన్మానం

**కారేపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని కారేపల్లి -1 అంగన్‌వాడి సెంటర్ అయాగా పని చేస్తున్న ఎల్.ప్రమీల ఉత్తమ అయాగా సన్మానం అందుకున్నారు. మంగళవారం ఖమ్మంలోని భక్తరామదాస కళాక్షేత్రంలో జరిగిన మహిళ దినోత్సవంలో ఖమ్మం మేయర్ పునకొల్లు శ్కెలజా చేతుల మీదిగా సన్మానం అందుకున్నారు. ఈ సందర్బంగా కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణి మాట్లాడుతూ.. అంగన్‌వాడి సెంటర్‌లో ఉత్తమ సేవలు అందించినందుకు కామేపల్లి ప్రాజెక్టు పరిధిలోని కారేపల్లి-1 సెంటర్ ఆయా ప్రమీల, కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల -4 సెంటర్ టీచర్ వీ.జ్యోతి లు ఉత్తమ సన్మానం అందుకున్నారని తెలిపారు. సన్మాన గ్రహితలను సీడీపీవో అభినందించారు.



# కృత్రిమ ఇసుక తయారీ కేంద్రంపై..

# టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు






- పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు
- ఇటాచి, 2- ట్రాక్టర్లు సీజ్..
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్):** కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్పీ ఆదేశానుసారం టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుంది. దాడులలో భాగంగా మంగళవారం సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామ శివారులో గల నక్కవాగులో వెండికోల్ వీరేశం ఇటాచితో మట్టిని తవ్వి రెండు ట్రాక్టర్ల ద్వారా నక్క వాగులోకి తీసుకువచ్చి, మట్టిలో నీళ్లుకొడుతూ భూసారాన్ని తగ్గించే విధంగా మట్టి నుండి ఇసుకను వేరు చేస్తూ కృత్రిమంగా ఇసుకను తయారు చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు దాడులు నిర్వహించి 1 ఇటాచి, 2- ట్రాక్టర్లను సీజ్ చేసి, ఫిల్టర్ ఇసుక నిర్వాహకునితో పాటు ఇటాచి, ట్రాక్టర్ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. తదుపరి విచారణకి సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు.

**నిందితుల వివరాలు.....**

వెండికోల్ వీరశం ఇస్మాయిల్ ఖాన్ పేట్, సంగారెడ్డి (ఇసుక ఫిల్టర్ నిర్వాహకుడు), వడ్డె నారాయణ ఎర్దనూర్, నినావత్ రాజు ట్రాక్టర్ డ్రైవర్ ఎర్దనూర్, తాండ, రాము ఇటాచి డ్రైవర్, ఇస్మాయిల్ లేబర్ ఉన్నట్లు తెలిపారు.



# కదనబేరికి కదలిన మల్యాల బీఆర్ఎస్

**మల్యాల, మార్చి 12 (నినాదం న్యూస్) :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ కదనబేరి కార్యక్రమానికి మల్యాల మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రైవేట్ వాహనాలలో వందలాది మంది కార్యకర్తలు కరీంనగర్ సభకు తరలి వెళ్లారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ హాజరయ్యే ఈ సభ విజయవంతం కావడానికి గ్రామ గ్రామాన ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# కరీంనగర్ ఎంపీ టికెట్ ప్రవీణ్ రెడ్డికే కేటాయించాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కరుణాకర్



**భీమదేవరపల్లి మార్చి 12 (నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి కరీంనగర్ ఎంపీ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కరుణాకర్ మంగళ వారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు సహకార సంఘం అధ్యక్షులుగా సుమారు 40ఏండ్లు రైతులకు సేవలందిన్న ఆయనకు సౌమ్యుడిగా పేరుంది. గతంలో హుజురాబాద్ పాత తాలూకాలో ప్రవీణ్ రెడ్డి తండ్రి విశ్వనాథ రెడ్డి సైతం రాజకీయాల్లో కొనసాగారు. తండ్రి బాటలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009లో హుస్నాబాద్ ఎమ్మెల్యే గెలుపొంది ఎమ్మెల్యేగా ఆయన ప్రజల మన్ననలు పొందారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీటు కేటాయిస్తే తప్పకుండా భారీ మెజారిటీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### విద్యార్థులకు చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# పరీక్షా ప్యాడ్ల పంపిణీ



**కారేపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలం గేటుకారేపల్లి హైస్కూల్ పదోతరగతి విద్యార్థులకు చంద్రు పౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణి చేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చంద్రు పౌండేషన్ చ్కెర్మన్ భూక్యా వీరన్న చేతుల మీదిగా పరీక్ష ప్యాండు, పెన్నులు, స్కేళ్లు అందజేశారు. పదోతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులు ప్రోత్సహక బహుమతులు అందజేయనున్నట్లు పౌండేషన్ చ్కెర్మన్ వీరన్న తెలిపారు. విద్యార్థులకు పౌండేషన్ సాయం చేయటాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు భూక్యా మంగిత్యా, భూక్యా గణేష్, రమేష్, వినోద్, రవి, హెచ్ఎం అదినారాయణ, ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్, అనంద్, సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమణ భూమిపై విచారణ

**పాలేరు మార్చి 12(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం పైనంపల్లి లో శ్మశాన వాటిక స్థలాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓ వ్యక్తి అక్రమించాడని,ఈ విషయాన్ని గ్రామస్తులు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఫిర్యాదు చేయడంతో వెంటనే ఆయన ఆక్రమిత భూమిపై విచారణ జరపా లని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రెవిన్యూ అధికారులు పైనంపల్లి వెళ్లి శ్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేపట్టారు. దీనిపై త్వరలోనే నివేదిక ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యడవల్లి సైదులు, యడవల్లి నాగరాజు, కుక్కల సామేలు, రెడ్డిమళ్ళ వెంకటరెడ్డి,కోమర దుర్గా ప్రసాద్,షేక్ సైదులు,చింతా వాసు,ఆవుల వెంకయ్య, యడవల్లి తిరుపయ్య,చల్లగుండ్ల వీరయ్య, పరిటాల నాగరాజు,కోత్త భద్రయ్య,లిక్కి భిక్షం,కోండ వెంకటేశ్వర్లు,కారంగుల సత్యం,దాసరి సురేష్,కోల్లపూడి సత్యం,భీమాల నాగులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ మార్చి 12 (నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని ముస్లిం సోదర, సోదరీమణులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్) మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తెల్లారుజామున పట్టణంలోని సీతారాంపురంలో గల మస్జిద్ – ఎ –అరాఫత్ (చిన్న మస్జిద్)లో ఫజర్ నమాజ్ ప్రార్థనలను ముస్లిం సోదరులు, కౌన్సిలర్ జానీ కాంగ్రెస్ నాయకుడు మోయిజ్, మత పెద్దలు, మస్జిద్ కమిటీ, పట్టణ చెందిన పుర ప్రముఖులు, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేశారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్షులు హాఫీజ్ యుద్దిన్ పాష, కార్యదర్శి మహబూబ్ అలీ (బాబా) హజ్ సోసైటీ మిర్యాలగూడ డివిజన్ జనరల్ సెక్రెటరీ ఎండి అర్షద్ ఖాన్, ముస్లిం మత పెద్దలు, ఖలీల్ ధాబా యజమాని ఎండి ముర్తుజా తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద ముఫ్తి ఇమ్రాన్, అబ్దుల్ అలాం, రిటైర్డ్ ఎస్సై గౌస్, కుర్బాన్ అలీ, సమద్, కాంగ్రెస్ నాయకుడు అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సిగరేట్ అమ్మకాలపై పోలీసుల దాడులు

**● జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 12 (నినాదం న్యూస్)** టాస్క్ ఫోర్స్ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వంచే నిషేధించబడిన ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ సిగరేట్లను అమ్ముతున్న దుకాణాలపై దాడులు నిర్వహించి సంగారెడ్డి పట్టణంలో కింగ్స్ పాన్ మహల్, పెగ్స్ అండ్ మగ్స్ పాన్ షాప్ లపై ఏకకాలంలో దాడులు నిర్వహించి, వివిధ రకాల నిషేధిత సిగరేటు ప్యాకెట్లు 72 సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రూపేష్ తెలిపారు. షాప్ యజమానులు మహ్మద్



సలీం నాల్సాబ్ గడ్డ సంగారెడ్డి, మహ్మద్ ఇర్ఫాన్ సంగారెడ్డి లను అదుపులోకి తీసుకొని నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే





**కాప్రా, మార్చి 12(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఈసిఐఎల్ లోని ఎస్ ఆర్ డి జి స్కూల్ ప్రాంగణంలో సోమవారం నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని ఎస్ ఆర్ డి జి స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ఎకడమిక్ పెయిర్, సైన్స్ ఫెయిర్ లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు నిర్వహించిన ఎకడమిక్ మరియు సైన్స్ ఫెయిర్ సృజనాత్మకతతో ఏర్పాటు చేశారని విద్యార్థులు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విజ్ఞాన వేత్త పి జయ ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కటి అద్భుతమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారని, వాటిని అన్నింటిని చూసి చాలా ఆనందపడ్డామన్నారు. విద్యార్థులు మూఢనమ్మకాలను ఆసరా చేసుకుని నష్టపోవద్దని, శాస్త్ర విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అందరూ గతంలో శాస్త్రవేత్తల మాదిరిగా మీరు కూడా నూతన ఆవిష్కారాలు కనుగొనాలని తెలిపారు. నిన్నటి రోజున అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 69వ వర్ధంతి జరిగిందని అయితే ఆ మహనీయుడు ప్రజలకు సర్వరోగ నివారిణి మాదిరిగా పెన్సిలిన్ కనుగొని ప్రపంచ జనాభా కు ఎంతో మేలు చేశారని అటువంటి కృషి మీలో జరగాలని కోరారు. స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన అన్ని విభాగాలు చాలా బాగున్నాయని, అందులో ఇంగ్లీష్ మీడియం అయినప్పటికీ తెలుగు అంశాన్ని చాలా చక్కటి ప్రదర్శనలు చేశారని, విద్యార్థులు సెల్ఫోన్లను వినియోగం తగ్గించి పుస్తకాలు చదవడం విజ్ఞాన దృక్పథంతో పనిచేయటం ద్వారానే ముందుకు సాగాలని, సెల్ఫోన్లను విసర్జించండి, పుస్తక పఠనాన్ని అభ్యాసంగా చేసుకోవాలని కోరారు. తెలుగు విభాగంలో ఎం సాత్విక్, విజయ్, హిందీ విభాగంలో అభిజ్ఞ, ప్రజ్ఞాప్రియ, ఇంగ్లీష్ విభాగంలో సంజన, నిత్య, మ్యాథ్స్ విభాగంలో స్వీటీ, ప్రజ్వల, సైన్స్ విభాగంలో ముఖేష్, అశ్మిత, సోషల్ విభాగంలో ఏం తేజస్విని, జి వైష్ణవి లకు సైన్సు సంబంధించిన పుస్తకాలను విజేతలైన పిల్లలకు బహుమతులను అందజేశారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు ప్రిన్సిపాల్ శోభా రెడ్డి గారికి ఆరోగ్య విషయంపై పుస్తకాన్ని గుర్తుగా అందించారు. స్కూలు లైబ్రరీ కొరకు విశ్వం జీవం మానవుడు విజ్ఞాన పుస్తకాలను అందించడం జరిగింది. ప్రిన్సిపల్ శోభా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన బహుమతులు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కలెక్టర్లు సంసిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.**

**నల్గొండ బ్యూరో, మార్చి 12(నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు జిల్లా కలెక్టర్లు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఓటరు జాబితాపై వచ్చిన అన్ని ఫిర్యాదులను విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ ను ముందే గుర్తించాలని, పార్లమెంటు ఎన్నికల్లో హెూమ్ ఓటింగ్ ప్రక్రియ సక్రమ నిర్వహణకు సరైన ప్రణాళిక ముందు నుంచి సిద్ధం చేసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి తప్పులు చేయవద్దన్నారు. పోలింగ్ రోజు రికార్డింగ్ కోసం సరైన వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతేకాక ఎన్నికల నోటిఫికేషన్ వేలువడినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో బాగంగా అవసరమైన వీడియో సర్వేలెన్సు, వీడియో వీక్షణ తదితర పనుల కోసం అవసరమైన కెమెరాలను ముందే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించి ఎన్నికల సంఘానికి పంపించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడల్ పోలింగ్ కేంద్రాలను బాగా తీర్చిదిద్దారని, అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సైతం మంచి మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్ ఓ కార్యాలయంతో పాటు, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో కమ్యూనికేషన్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఈనెల 13 లోగా పంపించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డేటా అప్డేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.అడిషనల్ సీఈవో లోకేష్ , సర్ఫరాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ ఓటరు జాబితా , పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు, వివిధ రకాల నోడల్ టీములకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలు , ఎన్నికల వెలువడిన తర్వాత ప్రతిరోజు సమర్పించే నివేదికలు, పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే మీడియా సమావేశం,





పొలిటికల్ పార్టీల కు సమాచారం, డీ ఫేస్ మెంట్ ,అనుమతులు, ఫిర్యాదుల పరిష్కారం ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సెక్టోరల్ అధికారుల నియామకం, హెూమ్ ఓటింగ్, నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,తదితర అంశాలపై వివరించారు.జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తోపాటు ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డిఆర్ఓ డి రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,ఆర్డీవోలు రవి కుమార్, చెన్నయ్య, రాములు, సుబ్రమణ్యం తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు .

# మిర్చి కూలీల ఆటో పల్టీ..

ఒకరు మృతి..పలువురికి గాయాలు
ముగ్గురికి తీవ్ర గాయాలు.. నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి వద్ద ఘటన







**పాలేరు మార్చి 12(నినాదం న్యూస్)** మిర్చి కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి పల్టీ కొట్టడంతో ఒక మహిళ మృతి చెందగా పలువురికి గాయాలైన ఘటన మండలంలోని సుర్దేపల్లి రామచంద్రాపురం గ్రామా ల మధ్య మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం లోని కృష్ణా పురం,అనంతగిరి గ్రామానికి చెందిన 13 మంది కూలీలు ఎన్టీఆర్ కృష్ణా జిల్లా పెనుగ్రంచి ప్రోలు గ్రామంలో మిర్చి ఏరేందుకు ఆటోలో బయల్దేరారు. సుర్దేపల్లి గ్రామ శివారు దాటగానే ఆటోకు అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డుపక్కకు వెళ్లి పల్టీ కొట్టింది. దాంతో ఆటోలో ఉన్న పెద్ద పొంగు పార్వతి(42) అనే మహిళకు తలకు తీవ్రగాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.మరో ఇద్దరికి బలమైన గాయాలయ్యా యి. వారిని వెంటనే నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గ్రామానికి చెందిన మరో 7మంది కూలీలకు స్వల్ప గాయాలు కావడంతో నేలకొండపల్లి ఆస్పత్రిలోనే చికిత్స అందించారు.స్థానికుల ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఫోన్ ద్వారా ఆరా తీశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న వారికి మెరుగైన చికిత్స అం దించాలని వైద్యులను ఆదేశించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పరామర్శిస్తూ.. ఓదారుస్తూ..

**కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన**

**కూసుమంచిలో హఫీజ్ ఉద్దీన్ ఇంట రంజాన్ దీక్షా పరులతో ముచ్చట**





**పాలేరు మార్చి 12 (నినాదం న్యూస్) :** కూసుమంచి మండలం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమం చి మండలం లో మంగళవారం ముమ్మరంగా పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి ఇళ్లకు వెళ్లి పరామర్శించి.. ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయకన్ గూడెంలో కంచర్ల ఉప్పమ్మ, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి, బొబ్బా అచ్చమ్మ, బయ్య నాగలక్ష్మి, ఎస్కే యాకూబ్ బీ లను పరామర్శించారు. ఆ తర్వాత గట్టుసింగారం, జుజుల్ రావుపేట గ్రామాల్లో పలువురి ఇళ్లకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. సత్యనారాయణ రాజు, దాట్ల వెంకన్న, పడిశాల సక్కుబాయి, వెంకటి, నాగమ్మ, శ్రీరాముల నీలమ్మ ల ఆరోగ్య పరిస్థితిని అడిగారు. అనంతరం లింగారం తండా లో వడిత్యవెంకటరాం ను పరామర్శించారు. ఎవరూ అధైర్య పడొద్దని.. అండగా ఉంటామని అభయమిచ్చారు.

**రాజీవ్ గాంధీకి నివాళి..ముస్లింలతో మాటామంతీ**

కూసుమంచి లోని ప్రధాన రహదారి వెంట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు హఫీజుద్దీన్ నివాసానికి వెళ్లారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా.. తొలి రోజా (ఉపవాసం) దీక్షను చేపట్టగా శుభాకాంక్షలు తెలిపారు. మసీద్ కమిటీ పెద్దలు, ముస్లింలతో ముచ్చటించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా.. ప్రశాంతంగా ఉపవాస మాసం గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు లింగారెడ్డి భీష్మాచారి, సూర్యనారాయణ రెడ్డి, పెండ్ర అంజయ్య, బెల్లంపల్లి లక్ష్మీకాంతమ్మ, రవీందర్, కంచర్ల నరేందర్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి, సుధీర్ రెడ్డి , శ్రీనివాసరెడ్డి, మల్బూరు, కనతారు నాగయ్య, నాగండ్ల నరసింహారావు, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మునగాలలో వీధి కుక్కల స్వైర విహారం.. బిక్కుబిక్కుమంటున్న జనం

**మునగాల,మార్చి12 (నినాదం న్యూస్):**కుక్కలు బాబోయ్ కుక్కలు ..పగలు రాత్రి అనే తేడా లేకుండా మునగాల ప్రధాన వీధుల్లో, చెత్త కుప్పల వద్ద కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల దాడితో వాహనదారులు, పాదచారులు బెదిరిపోతున్నారు. గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మునగాల మండల కేంద్రంలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా పదుల సంఖ్యలో కుక్కలు తిరుగు తున్నాయి. ఏ వీధి చూసిన కుక్కల గుంపులే కనిపిస్తున్నాయి. ప్రధానంగా సర్వీస్ రోడ్డు పిచ్చయ్య హోటల్ సమీపంలో తెల్లవారుజామున రాత్రి సమయంలో కుక్కలు వెంబడిస్తుండడంతో అటువైపు వెళ్లడానికి జనం జంకుతున్నారు.ఉదయం వాకింగ్ పోయేవారు, ద్విచక్రవాహనాలపై వెళ్లే వారి వెంట పడి తరుము తున్నాయి. ఉదయం వేళల్లో కంటే రాత్రి వేళల్లో కుక్కలు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తూ జనాన్ని భయాందోళనకు గురి చేస్తున్నాయి. రాత్రి వేళల్లో ఉద్యోగాలు చేసే చోటు నుంచి ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు, ఇంటి నుంచి దుకాణాలకు వెళ్లేటప్పుడు చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు.రాళ్లు తీసుకొని కొట్టినా వెంటపడి తరుముతున్నాయి. అతి కష్టం మీద వాటి బారి నుంచి తప్పించుకుని ఇళ్లకు చేరుకునే సరికి చుక్కలు కనిపిస్తున్నాయని మునగాల వాసులు వాపోతున్నారు. కుక్కల దాడిలో పలువురు గాయపడ్డారని చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలను పట్టుకొని తీసుకెళ్లాలని కోరుతున్నారు.

# రేపు, ఎల్లుండి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



**పాలేరు మార్చి 12 (నినాదం న్యూస్)** పాలేరు : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 13,14వ తేదీల్లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ, చౌటపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయగూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీన... కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# మునగాలలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం ఒకరికి తీవ్ర గాయాలు



**మునగాల మార్చి12(నినాదం న్యూస్):** మునగాల గ్రామ శివారు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో విజయనగరం నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు మంగళవారం స్థానిక ఎస్.ఐ బైరెడ్డి అంజిరెడ్డి తెలిపారు. వివరాల్లోకెళితే ఆంధ్రప్రదేశ్ విజయనగరానికి చెందిన బొడ్డు అభిలాష్ (రైల్వే కాంట్రాక్టర్)తన కుటుంబ సభ్యులతో విజయనగరం నుంచి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో మునగాల గ్రామ శివారు లో కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. తృటిలో పెను ప్రమాదం తప్పింది.ప్రమాదం సంభవించినప్పుడు కారు లో అభిలాష్ కుటుంబ సభ్యులు నలుగురు ఉన్నట్లు.... అందులో అభి లాష్ తండ్రి కి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన 108 లో మెరుగైన వైద్య సహాయం నిమిత్తం సూర్యాపేటకు తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ తెలిపారు.



## జీవో నెం.46 వెంటనే రద్దు చేయాలి - కత్తి నాగబాబు



**మునగాల,మార్చి12 (నినాదం న్యూస్):** నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్న జీవో నెం 46 ను వెంటనే రద్దు చేయాలని మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో బి ఎస్ ఎఫ్ ఐ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి నాగబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో జీవో నంబర్ 46 అమలు చేయడంతో గ్రామీణ నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామక మండలి చేపట్టిన రాష్ట్ర ప్రత్యేక పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ విషయంలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయినా అప్పటి బీఆర్ఎస్ సర్కార్ వెనక్కు తగ్గలేదు. దీంతో కానిస్టేబుల్ అభ్యర్థులు జీవో 46 రద్దు చేయాలని కోరారు. కానీ రద్దు చేయాలేదు. దీంతో చాలా మంది నిరుద్యోగులు నష్టపోయారు. తమ ప్రభుత్వాం రాగానే జీవో నంబర్ 46 రద్దు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు హామీ ఇచ్చి, మీరు గ్రామాలకు వెళ్లి కాంగ్రెస్ ను గెలపించాలని కోరారు. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడైనా ఆ జీవో రద్దు చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.


గురుకుల ఉద్యోగాల భర్తీలో రిలింక్విష్మెంట్ విధానాన్ని పాటించి ఖాళీలు మిగలకుండా భర్తీ చేయాలనీ,గ్రూప్-1,2,3 పోస్టులను ప్రస్తుతం ఉన్న ఖాళీలకు అనుగుణంగా పెంచాలనీ, టెట్ నిర్వహించిన తర్వాతే డీఎస్సీ పరీక్ష నిర్వహించాలనీ, నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కత్తి నాగబాబు డిమాండ్ చేశారు.

## ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారిన చెట్లు.



**ధర్మారం మార్చి 12 ( నినాదం న్యూస్)** ధర్మారం మండల కేంద్రంలో ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా చెట్లు ప్రమాదకరంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. కేడిసిసి బ్యాంకు ఎస్బిఐ బ్యాంకు గాయత్రి బ్యాంకు మూడు బ్యాంకులు ఒకే దగ్గర ఉండటంవలన జనం ఎప్పుడు రద్దుగా ఉంటుంది అదే ప్రదేశంలో చెట్టు మొత్తం ఎండిపోయి ప్రమాదకరంగా మారింది అలాగే ఇదే జాతీయ రహదారిపై కరెంటు సబ్స్టేషన్ ఎదురుగా రెండు చెట్లు, ఎండిపోయి ప్రమాదకరంగ ఉండటం వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రానున్నది వర్షాకాలం కావున గాలులు వీచే ప్రమాదం ఉంది కాబట్టి , ఎలాంటి ఎలాంటి ప్రాణ నష్టం జరగక ముందే సంబంధిత రోడ్లు భవనాల అధికారులు, వెంటనే స్పందించి రోడ్లపై ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు .

## హాల్ టికెట్ లేదని పరీక్షకు అనుమతించని టీచర్లు



**పాలేరు మార్చి 12 (నినాదం న్యూస్)** నేలకొండపల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ సిఇసి చదువుతున్న విద్యార్థికి హాల్ టికెట్ లేదనీ పరీక్షా కేంద్రం కు అనుమతించని టీచర్లు,అనంతనగరం గురుకుల పాఠశాలకి విద్యార్థి పరీక్షా కేంద్రానికి వెళ్తుండగా మార్గం మధ్యలో హాల్ టికెట్ పోవడంతో, తిరిగి ఆ విద్యార్థి తన చదువుతున్న కళాశాలకు వెళ్లి అదే సమయానికి అక్కడ పరీక్ష కేంద్రం వెళ్ళితె, విద్యార్థిని అనుమతించలేదు సమయానికి ఇంటర్నెట్ షాపుకి వెళ్లితే షాపు తెరవకపోవడంతో. విద్యార్థి ఏడ్చుకుంటూ తిరిగి వెళ్ళిపోయాడు

# పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి మార్చి 12(నినాదం న్యూస్)** మండలంలోని ఆర్నకొండ, రాగంపేట, రేవెల్లి, దేశాయిపేట గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల రూపాయల నిధులతో మంజూరైన సీసీ రోడ్లకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటిస్తూ, అధికారుల పర్యవేక్షణలో పనులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, ఎంపిటిసి సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కూకట్ల తిరుపతి, గొల్ల సునంద , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిరెడ్డి , ఎంపిటిసి రంగన్న, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, మాజీ సర్పంచులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బన్సల్ పరివార ఐక్యత కోసం మేళ శ్యామ్ కార్యక్రమం



**అల్వాల్, మార్చి 12 (నినాదం న్యూస్):** బన్సాల్ పరివార్ ఐక్యత కోసం మేళా శ్యామ్ కా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని నిర్వాహకులు మనీష్ బన్సాల్, సురేంద్ర బన్సాల్ లు తెలిపారు. మంగళవారం అల్వాల్లో వారు మీడియాకు ఓ ప్రకటన ద్వారా విడుదల చేశారు. ఈనెల 16వ తేదీ కొంపల్లి లోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో బన్సాల్ పరివార ఆధ్వర్యంలో "మేల శ్యామ్ కా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు కలిసి ఆహ్వాన పత్రిక అందజేసినట్టు పేర్కొన్నారు.



# బైక్ పై నుంచి పడి వ్యక్తి మృతి

**పాలేరు మార్చి 12(నినాదం న్యూస్)ఫ** నేలకొండపల్లి మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామానికి చెందిన అడపాల సుధాకర్(34)అనే వ్యక్తి బైక్ పై నుంచి పడి మృతి చెందారు.అయితే మంగళవారం ఉదయం తన గ్రామం నుంచి నేలకొండపల్లి తన బైక్ పై వస్తుండగా ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో ఒక్కసారిగా పడి మృతి చెందినట్లు తెలుస్తోంది.అయితే మృతుడికి మూర్ఛ వచ్చి ఇలా జరిగిందని స్థానికులు చెబుతున్నారు.ఇతను ప్రైవేట్ గా కరంటు పని చేస్తుంటాడు.దీనితో వారి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

# సంస్కృతిక కళకు రాబోయే తరాలకు గుర్తింపు



**మహేశ్వరం, మార్చి 12 ( నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాష సంస్కృతిక కళకు రాబోయే తరాలకు అందించటానికి త్యాగరాజ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజ్ కూచిపూడి అసిస్టెంట్ లెక్చరర్ భాగ్యలత అన్నారు. వేములవాడ రాజన్న పరిధిలో తెలంగాణ ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ వారిచే 6.30 రాత్రి నుండి పగలు ఆరున్నర వరకు కళాకారులచే కార్యక్రమం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ శ్రీ త్యాగరాజ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజ్ లో పనిచేయుచున్న కూచిపూడి అసిస్టెంట్ లెక్చరర్ భాగ్యలత, శిష్య బృందం 25 గురు నాట్య కళాకారుల చే శివతాండవంను, శివ స్తోత్రములను కూచిపూడి నృత్యం లను ఎంతో చూడముచ్చటగా ప్రదర్శించడం జరిగింది. ప్రదర్శనకు ఎందరో ప్రశంస లను అందుకోవడమే కాక సంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ చే ప్రశంసలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు భాష కళాకారుల కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కళలని కళాకారులని ఎంతో అభినందించారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులకు అలరించాయి. గురువు భాగ్యలత ప్రతి సంవత్సరం వారికి వేములవాడ లో అవకాశం రావడం తమ అదృష్ట గా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అభిమానులు పెద్దలు స్నేహితులు బంధువులు నాయకులు సిబ్బంది కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## అనుమానాస్పద వ్యక్తి మృతి

**అల్వాల్ ,మార్చి( నినాదం న్యూస్)**

అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిఎన్ఆర్ హాస్పిటల్‌లో కంపౌండర్, ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న రాము (27) వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేశారు. సంఘటన తెలుసుకున్న అల్వాల్ పోలీసులు.. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



### సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు

# అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**-ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి**




**జగిత్యాల, మార్చి 12(నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధ నల ప్రకారం సజావుగా నిర్వహిం చేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని, దీనికోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు .పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, కోరుట్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్, సంభందిత తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులను ఆటంకపరిచిన వారిపై కేసు నమోదు

**-అక్రమ ఇసుక రవాణా చేస్తే సహించేది లేదు**

**-జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి**



**జమ్మికుంట, మార్చి 13 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామం నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను జమ్మికుంట పోలీసు వారు పట్టుకొని పోలీస్ స్టేషన్లో పెట్టే క్రమంలో పోలీసు వారి విధులను ఆటంకపరిచి ఇసుక ట్రాక్టర్లను తీసుకువెళ్లిన వారిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. విలాసాగర్ గ్రామానికి చెందిన చెందిన గరిగంటి అశోక్, చెవుల రాకేష్, రాచపల్లి ప్రశాంత్, చెవుల సందీప్, మోరే హరిబాబు లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. ప్రతినిత్యం ప్రజల సంక్షేమం కోసం ప్రజల శాంతిభద్రతల కోసం పనిచేసే పోలీసులపై తురుసుగా ప్రవర్తించే వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరుగుతుందని అక్రమంగా ఎవరు ఇసుక రవాణా చేసిన ఇకపై కఠిన చర్యలు ఉంటాయని సిఐ ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతిరోజు పోలీస్ విధులను అనుసరిస్తూ వారియొక్క సమయాన్ని తెలుసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారి పై కేసులు తప్పవని రాత్రి సమయాల్లో అనవసరంగా బయట తిరిగే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని పట్టణ ఇన్స్పెక్టర్ వి. రవి తెలిపారు.

## మహిళా సదస్సుకు జెండా ఊపి బస్సు ప్రారంభించిన ఎంపీపీ అనసూర్య

**పరకాల మార్చి 12 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన మహిళా సదస్సులో మహిళా సోదరులు పాల్గొనేందుకు నడికుడ మండలం నుండి బస్సు ఏర్పాటు చేయగా ఈ బస్సును మండల ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ చలో హైదరాబాద్ మహిళా సదస్సు బయలుదేరిన మహిళలందరికీ ప్రతి బస్సులో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని బస్సులో బయలుదేరిన సమయం నుండి వచ్చేదాకా వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వారికి సెక్యూరిటీగా పోలీసు వారిని మరియు మహిళా సమైక్య అధికారులు ఏఎన్ఎం లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్న శుభ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు మహిళా సదస్సుకు పోవడం జరిగిందని తెలిపారు. మండల ఎంపీడీవో శ్రీనివాస్ ఏపీఎం రమాదేవి పాల్గొన్నారు.

### కేసీఆర్ కరీంనగర్‌లో అడుగుపెట్టగానే

# ఈ నేల పులకించింది: గంగుల



**కరీంనగర్, మర్చి 12(నినాదం న్యూస్):** కేసీఆర్ కరీంనగర్‌లో అడుగుపెట్టగానే ఈ నేల పులకించిపోయిందని బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కదనభేరి సభలో గుంగుల కమలాకర్ ప్రసంగిస్తూ.. 2001లో తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీని స్థాపించినప్పుడు కేసీఆర్ ఈ కరీంనగర్ గడ్డ నుంచే సింహగర్జణ చేశారని, ఆ తర్వాత విజయవంతంగా లక్ష్యాన్ని సాధించారని గంగుల గుర్తుచేశారు. దళితబ ంధు, రైతుబంధు లాంటి పథకాలను కేసీఆర్ ప్రభుత్వం ఇక్కడి నుంచే ప్రారంభించి సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసిందని చెప్పారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం ఈ కరీంనగర్ గడ్డ నుంచే కదనభేరి మోగించేందుకు కేసీఆర్ వచ్చారని అన్నారు. ఈ కదనభేరితో లోక్‌సభ ఎన్నికల కదనరంగంలో దూకి ఘన విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. పార్లమెంటులో కొట్లాడి కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా మార్చిన ఘనత అప్పటి మన ఎంపీ వినోద్‌కుమార్‌కే దక్కుతుందని గంగుల అన్నారు.

## రైతు నేస్తం ద్వారా రైతులకు అవగాహన



**పరకాల మార్చి 12 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటూ వారి వేసే పంటల పై అవగాహన కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతు వేదికలనందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని రైతు వేదిక యందు రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్రంలోని వ్యవసాయానికి సంబంధించిన శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయం పంట మార్పిడి మామిడి పంటలో కింద రాలకుండా తీసుకునే చర్యలు వడగాల్పుల సమయంలో చేపట్టవలసిన పద్ధతుల గురించి తెగుళ్ల గురించి చీడ పురుగుల గురించి శాస్త్రవేత్తలు మరియు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంతో ఉద్యానవన శాఖ అధికారి మధురిక మరియు పరకాల నడి కూడ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు. .

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**-ఎట్టకేలకు నెరవేరిన ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం**
**-ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చందా రాజు**



**జమ్మికుంట, మార్చి 12 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఆర్యవైశ్య మహాసభ నాయకులు మంగళవారం సంతోషం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చినా కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో విఫలం చెందిందని గుర్తుచేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించడం కోసం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పక్షాన పలుమార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పిస్తూ..గత ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందే ఆర్యవైశ్య మహాసభ పెద్దలకు ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని..తద్వారా ఆర్యవైశ్యులందరికీ లబ్ధి చేకూరుస్తామని కాంగ్రెస్ పెద్దలు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నేడు నిలబెట్టుకుంటూ..ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ప్రకటించారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీద ఆర్యవైశ్యు లందరూ లబ్ధి పొంది ఆర్థిక పురోభివృద్ధి సాధించేందుకు ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ముందు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరా వాది లక్ష్మీనారాయణ కూడా ముఖ్యమంత్రితో కార్పొరేషన్ అంశాన్ని గురించి చర్చించడమే కాకుండా..దాన్ని మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య మహాసభ తో పాటు ఆర్యవైశ్యులందరికీ గర్వకారణం అని చెప్పారు. ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా కరీంనగర్ జిల్లా పరిధిలోని పట్టణాల, మండలాల ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించుకుని..కార్పొరేషన్ మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చందరాజు శివనాధుని శ్రీనివాస్, కోశాధికారి అనగం శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్ తదితరులు కోరారు.

## ప్రతిభ పరీక్షలో మండల స్థాయిలో మొదటి బహుమతిని గెలుచుకున్న కృష్ణవేణి స్కూల్ విద్యార్థిని లాస్యశ్రీ



**చౌటుప్పల్ మార్చి 12(నినాదం న్యూస్ )**చౌటుప్పల్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18 న నిర్వహించిన ప్రతిభ పరీక్షలో మండల స్థాయిలో క్రిష్ణవేణి పాఠశాల 10వ తరగతి విద్యార్థిని టి.లాస్యశ్రీ, మొదటి బహుమతి గెలుచుకు న్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.చం దన, టి. లాస్యశ్రీ ని అభినం దించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ గుత్తా గోపాల్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ వి.రమేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి ఎలక్ట్రీషన్ మృతి



**కోదాడ,మార్చి 12(నినాదం న్యూస్):** విద్యుత్ శాఖ తో ఎలక్ట్రిషన్ మృతి చెందిన సంఘటన కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కాపుగల్లు గ్రామానికి చెందిన షేక్ జానీమియా( 35 )ఎలక్ట్రిషన్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. ఇదే క్రమంలో సోమవారం తన ఇంటిలో విద్యుత్ తీగ తెగగా, తెగిన విద్యుత్ తీగను రిపేర్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించడంతో , షాక్ కు గురై కింద పడిపోగా అతని భార్య చూసి వెంటనే కోదాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా డాక్టర్ పరిశీలించి అప్పటికే చనిపోయినట్లుగా తెలిపారు. మృతుని భార్య అయిన షేక్ రజియా బేగం ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు..

## చౌరస్తా కేఫ్ లో హరీస్, హలీం సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ మార్చి 12 (నినాదం న్యూస్):** మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద చౌరస్తా కేఫ్ లో యూనూస్, గాయస్ క్యాటరింగ్ అండ్ కుకింగ్ హైదరాబాది రియల్ టెస్ట్ హరీస్, హలీం సెంటర్ లను మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మున్సిపల్ చైర్మన్ తీరునగర్ భార్గవ్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జానీ, సలీం, ఖలీల్ దాబా యజమాని ఎండి ముర్తుజా, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మోయిూజ్, గోవింద్ రెడ్డి, నవాబ్, అమృతం సత్యం, తోపాటు సీనియర్ జర్నలిస్ట్ లు ఖాజహామీదుద్దీన్, ఎండి అస్లాం, తోపాటు అయాజ్ ఆరిఫ్ అలీ, ముజీబ్, నాహీద్, అతిక్, పాల్గొన్నారు .

## కోదాడకు నేడు ఉప ముఖ్యమంత్రి రాక

**కోదాడ,మార్చి 12(నినాదం న్యూస్):** నేడు కోదాడకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రానున్నారు. కోదాడ మండలం రెడ్ల కుంట గ్రామంలో 47.54 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో 5.30 కోట్లతో ఉత్తం పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరణ కార్యక్రమంలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో తో కలిసి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి కోదాడకు వస్తున్న క్రమంలో పోలీసులు భారీ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కేసముద్రం మార్చి 12 (నినాదం న్యూస్):** మండలంలోని చిన్న ముప్పారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయులుగా మారి అన్ని తరగతుల వారికి బోధించడం లో, పాఠశాల నిర్వహణలో చాలా చురుకుగా పాల్గొన్నారు. తమకు బోధిస్తున్న ఉపాధ్యాయుల వలె తాము కూడా ఉపాధ్యాయులుగా మారి బోధించడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని విద్యార్థులన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కదిరే ప్రభాకర్ విద్యార్థులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ గా అనుదీప్ ,ఎంఈఓ గా సాయికుమార్, ప్రధానోపాధ్యాయులుగా రుత్విక్, ఉపాధ్యాయులుగా రక్షిత, అక్షిత ,మల్లీశ్వరి, సౌమ్య ,మేఘన ,నాగ చైత్ర శివప్రియ ,కృషిత ,ఉమేష్ వైభవ్, పీఈటీలుగా నవీన్, రక్షిత ,చందు ,నవదీప్, శివమణి ,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు

## మార్క్సిజం అజయమైనది



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 12 (నినాదం న్యూస్):** మార్క్సిజం అజయమైనది సోషలిజం అనివార్యం భారత కమ్యూనిస్టు పార్టీ సోషలిజమే లక్ష్యంగా వర్గ పోరాటాలను కొనసాగిస్తుందని దానికి ఆకర్షితులు అవుతున్న కాంగ్రెస్ పార్టీ నుండి సిపిఐ పార్టీలో ఎర్ర కుమారస్వామి ఎల్లాపూర్ నుండి, శాఖ కార్యదర్శి షేక్ బాబు విశాలాంధ్ర మేనేజర్, ఎర్ర నాగరాజు హనుమకొండ సిపిఐ జిల్లా సమితి సభ్యులు, నేదునూరి రాజమౌళి బి కె ఎం యూ జాతీయ నాయకులు మోత లింగారెడ్డి పార్టీ కండువా కప్పి వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి మంగళవారం సిపిఐ పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా కుమారస్వామికి సిపిఐ సభ్యత్వం అందజేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ చేస్తున్నటువంటి పోరాటాలకు, మార్క్సిస్టు సిద్ధాంతానికి ప్రభావితమై, పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో వీరోచిత పోరాటాలు చేసి, అనేక త్యాగాలకు నిలయంగా నిలిచి, పార్టీ నాయకత్వం, పేద ప్రజల సమస్యలపై పనిచేయడం నన్ను ప్రభావితం చేసిందని కుమారస్వామి తెలిపారు.

## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 12 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం కి చెందిన గంగుల విజయ, భాస్కర్ ల కూతురు చిరంజీవి అంజలి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చల్లా కానుక అందజేసిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్. ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోలి రాజయ్య, మాజీ ఎంపీటీసీ పిట్టల రాజు, నాసం కృష్ణ, గోదాసి సదానందం, రాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.